ఆంగ్లసంవత్సరాదితో కిటకిటలాడిన దేవాలయాలు

చౌడేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త

నూతన ఆంగ్లసంవత్సర వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. దేవాలయాలు, చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం, స్థానిక మృత్యుంజయేశ్వరాలయం, చౌడేశ్వరీ, కమలాంజనేయస్వామి, రాజనాలబండ ప్రసన్న ఆంజనేయ స్వామి, పందిళ్ళపల్లి, శెట్టిపేట వినాయకస్వామి, పుదిపట్ల పంచ లింగాలు, వైష్ణవీదేవి, లద్దిగం నీలకంఠేశ్వరస్వామి, తదితర ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అధికారులు, సిబ్బంది నూతన సంవత్సరాదిని ఘనంగా జరుపుకొన్నారు.

స్వర్ణ కవచ కిరీట అలంకారంలో శ్రీచెంగాళమ్మ

నూళ్లూరుపేట, జనవరి 1 ప్రభాతవార్త

తెలుగు, తమిళ భక్తుల ఆరాధ్యదైవమైన శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారు నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరిం చుకుని స్వర్ణకవట కిరీట స్వర్ణాభరణ అలంకారంతో గురువారం భక్తులకు దర్శన మిచ్చింది. అమ్మవారికి వేకువజామున ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, 4 గంటల నుంచి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం నుంచి భక్తుల రద్దీతో ఆలయం కిటకిట లాడింది. దేవస్థానం సహాయ కమిషనర్ బి.ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, పలువురు ప్రముఖులు అమ్మణ్ణిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆనందమానందమాయే!

శ్రీవారి ఆలయం ముందు హ్యాపీ న్యూ ఇయర్ సంబరాలు

తిరుమల, జనవరి 1 ప్రభాతవార్తప్రతినిధి: నూతన ఆంగ్లసంవత్సరం 2026లో అంతా శుభాలు కలగాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భక్తకోటి ఆకాంక్షించారు. అర్ధరాత్రి 12గంటలు దాటిన తరువాత అశేషసంఖ్యలో భక్తులు ఆలయం ముందే సంబరాలు చేసుకున్నారు. సామాన్యభక్తులు ఆలయం ముందుకు చేరి గోవిందనామస్మరణలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం కొత్త సాంప్రదాయంగా కనిపించింది.

సంవత్సరాదికి
కాణిపాకంలో పోటెత్తిన భక్తులు

-దర్శనానికి నాలుగైదు గంటలు

ఆలయ క్యూలైన్లు నిండిపోవడంతో ఆలయ వెలుపల కిక్కిరిస్తున్న భక్తులు

కాణిపాకం, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరాది సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయం పోటెత్తింది. విఘ్ననాధుడైన గణనాధుని దర్శించుకుంటే సంవత్సరం అంతా శుభాలే జరుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీనితో స్వామివారి దర్శనార్థం ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి కూడా భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీనితో కాణిపాకం ఆలయం, పరిసరాలన్ని భక్తజన సందోహంతో కిక్కిరిసింది. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్ ఆదేశాలతో ప్రత్యేక అలంకరణ, ఏర్పాట్లు లేకుండానే కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం ఛైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్‌ల ఆధ్వర్యంలో నూతన సంవత్సరాదికి సన్నదమైనప్పటికి భక్తులు విశేషంగా తరలివచ్చారు. అయితే ఆలయంలో గురువారం అర్ధరాత్రి అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని చందనం, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించి ధూపదీపనైవేద్యాలను సమర్పించిన అనంతరం వేకువజామున 3 గంటల నుండి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. స్వామి దర్శనం కోసం తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలన్ని నిండిపోయాయి. అయినప్పటికి ఆలయంలో కూలైన్లన్ని నిండిపోవడంతో 100 శీఘ్రదర్శనం, 150 రూపాయలు అతి శీఘ్ర దర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు స్వామివారి దర్శనం కోసం గంటల తరబడి వేచివుండాల్సిన పరిస్థితి చిత్తూరు డీఎస్పీ సాయినాథ్, రూరల్ వెస్ట్ సీఐ శ్రీధర్‌నాయుడు, స్థానిక ఎస్సై నిరసింహులుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉచిత ప్రసాదంను ప్రారంభిస్తున్న ఈఓ పెంచల కిషోర్

నిరాంతరాయంగా నిత్యాన్నదానం

నూతన సంవత్సరాది సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఆధ్వర్యంలో ఉదయం నుండి రాత్రి వరకు నిత్యాన్నదాన భవన్‌లో ఉచితంగా అన్నప్రదాద వితరణ గావించారు. భక్తుల రద్దీ దృష్యా ఉదయం నుండి రాత్రి వరకు అన్న ప్రసాద వితరణ గావించారు. అలాగే ఆలయంలో కూల్యైన్లులో వేచివున్న భక్తులకు దేవస్థానం తరపున బాదంపాలు, బిస్కెట్‌లను పంపిణీ చేశారు. పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ భక్తులకు బాదంపాలు, బిస్కెట్‌లను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే పలువురు దాతలు ఆలయం వెలుపల ఉచిత ప్రసాదం పంపిణీ చేయగా దేవస్థానం తరపున పులిహోర ప్రసాదాలను అందజేశారు.

వార్త దినపత్రిక మరింత అభివృద్ధిలోకి రావాలి

వార్త 2026 క్యాలెండరు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్ , జనవరి 1 ప్రభాతవార్త : 2026 నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టరేట్లో వార్త జాతీయ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వార్త జాతీయ దినపత్రిక మరింత అభివృద్ధిలోకి రావాలని, జాతీయ, రాష్ట్ర, ప్రధానంగా జిల్లాలో ప్రధాన అంశాలను ప్రచురించడంతోపాటు జిల్లా ప్రజల, అధికార అనధికార, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రజలు, యువత, విద్యార్థుల సమస్యలను జిల్లా అధికారులు, సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా శీర్షికలను ప్రచురించి అందరి మన్ననలను పొందాలని కోరారు. అనంతరం కలెక్టర్‌ను వార్త జిల్లాకేంద్రం మీడియా సిబ్బంది శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు.

"వార్త" ప్రజలపక్షం

-క్యాలండర్ ఆవిష్కరణలో ఆర్‌టిఓ మురళీమోహన్

తిరుపతికలెక్టరేట్,జనవరి 1ప్రభాతవార్త: వార్త జాతీయతెలుగుదినపత్రిక ఎప్పుడూ ప్రజలపక్షాన నిలబడి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళడంలో విశేష కృషి చేస్తోందని తిరుపతి జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. తొలినుండి వార్త ప్రజలకు చేరువగా ఉంటూ సమస్యలను వార్తల రూపంలో పాత్రికేయులు నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావడంలో చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సాంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ నూతన ఒరవడితో ముద్రించిన 2026 నూతన సంవత్సరం క్యాలండర్‌ను గురువారం ఉదయం ఆర్‌టిఓ మురళీమోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్త యాజమాన్యంకు ఆర్‌టిఓ మురళీమోహన్, ఎంవిఐలు శ్రీనివాసులు, సుబ్రమణ్యం, అతికానాజ్, స్వర్ణలత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్త జిల్లాకేంద్రం మీడియా సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా అడుగులు

నూతన సంవత్సరం పురస్కరించుకుని కలెక్టర్ పిలుపు

చిత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త:

2026 సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి దిశగా పయ నింపచేయడా నికి జిల్లా అధికా రులు సమిష్టిగా కృషి చేయా లని కలెక్టర్ సుమిత్‌కుమార్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్‌లు కలిసి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా చిత్తూరు జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానం నిలపడానికి అధికారులు అందరు సమిష్టిగా కృషి చేయాలన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను జడ్పీ సిఇఓ రవికుమార్‌నాయుడు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్, చిత్తూరు మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిక సూపరిటెండెంట్ డాక్టర్ ఉషశ్రీ, మాజీ సైనికుల సంక్షేమ శాఖ అధికారి కేశవులు, హౌసింగ్ పిడి పద్మనాభం, డ్వామా పిడి రవికుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శంకరన్ తదితరులు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కాణిపాకం ఆలయంలో చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల దంపతులకు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ పెంచలకిషోర్‌లు

జిల్లా కలెక్టరేట్‌లో నూతన సంవత్సర సంబరాలు

తిరుపతి కలెక్టరేట్, జనవరి 1 ప్రభాతవార్త : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తిరుపతి జిల్లా కలెక్టరేట్లో గురువారం వైభవంగా 2026 నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రెడ్డి మోర్య, సబ్ కలెక్టర్లు, డిఆర్‌ఓ నరసింహులు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు అధికార, అనధికార , వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, కలెక్టర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా కలెక్టర్కు శాలువా పుష్ప గుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయాలు భక్తులతో కళకళ

శ్రీకాళహస్తి,జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సరం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయం మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న దేవాలయాలు కిట కిట లాడాయి. అధికారుల సమాచారం మేరకు గురువారం సాయంత్రం వరకు సుమారు 35వేల మంది స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు తెలిపారు. ఇక పట్టణంలోని ముత్యాలమ్మగుడి, సుబ్రమణ్యం స్వామి ఆలయాలు, కొండపై వెలసిన కనకదుర్గమ్మ, సుబ్రమణ్యం స్వామి ఆలయాలు కిట కిట లాడాయి. కాగా శ్రీకాళహస్తికి సమీపంలోని వేడాం వద్ద వెలసిన దక్షిణ కాళీ మాత ఆలయం వద్ద వేడాం గ్రామస్తులు తమ సొంత డబ్బులతో వచ్చిన భక్తులు భోజన సదుపాయం కల్పించారు. ఇక ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా వేయి లింగాల కోనలో వెలసిన సహస్రలింగేశ్వరుని దర్శించుకొనుటకు భక్తులు తరలివ చ్చారు. తొండమనాడులో వెలసిన భూదేవి,శ్రీదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు.సువర్ణముఖి తీరాన వెలసిన మూకేశ్వరాలయం భక్తల శివనామస్మరణతో పునీతమయ్యాయి. ఇక శ్రీకాళహస్తికి సమీపంలోని అర్ధనారీశ్వరాలయం భక్తుల తాకిడితో కళ కళ లాడింది.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో సుదర్శనం:

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులకు గురువారం సుదర్శనం అవకాశం లభించింది,సాధారణంగా పండగల సమయాల్లో కనురెప్పపాటు దర్శనం కూడా అవకాశం లభించని ఆలయంలో ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి చేపట్టిన సంస్కరణలతో వచ్చిన ప్రతిభక్తునికి సుదర్శనం అవకాశం లభించింది.అంతేకాక వచ్చిన ప్రతి భక్తునికి ఉచిత ప్రసాదంతో పాటు నిత్యాన్న ప్రసాదంలో వేలాది మందికి భోజనాలు ఏర్పాటు చేసారు. భక్తులు తరలిరావటంతో నాలుగుమాడావీధులతో పాటు జయరామారావు వీధి, సినిమావీధి, ఆర్‌టిసి బస్టాండ్ పరిసరాలు వాహనాల రద్దీ చోటు చేసుకుంది.

రైల్వే కోడూరు ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది

- తిరుపతి జిల్లాలో విలీనం...కోడూరులో ఆనందోత్సాహాల వెల్లువ

తిరుపతిరూరల్ - ప్రభాతవార్త: దశాబ్దాలుగా రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలు గుండెల్లో పెట్టుకున్న కల ఎట్టకేలకు నెరవేరింది. ఎప్పుడేప్పుడా అని దశాబ్దాల ఎదురుచూపుకు కూటమి ప్రభుత్వ ప్రకటనతో నూతన ఉత్సాహాన్ని రేకెత్తిస్తుంది. రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపడంతో ప్రజల్లో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఎల్లవేళల తిరుపతివైపు మొగ్గు చూపే కోడూరు ప్రజల ఆశలు నిజమయ్యాయి. తిరుపతి జిల్లా అంటేనే ఆధ్యాత్మికత, విద్యా, వైద్యం, రవాణా, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా గుర్తింపు ఉంది. ఇప్పటివరకు ఏ అవసరం వచ్చిన తిరుపతికి వెళ్ళే చక్కదిద్దుకునే కోడూరు ప్రజలకు..ఇకపై పరిపాలనా పరంగా కూడా తిరుపతి జిల్లా కేంద్రంగా ఉండటంతో అభివృద్ధి వేగవంతమవుతుందనే నమ్మకం వ్యక్తమైతుంది. హైవేలు, రవాణా సౌకర్యాలు, విద్యా, వైద్య సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు మరింత దగ్గరవుతాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ప్రకటనతో కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని పార్టీల జేఏసి నాయకులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు సంబరాలు జరుపుకుంటూ విజయోత్సవ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని మంగంపేట ముగ్గురాయి(బేరైటీస్)కు ప్రపంచ ప్రసిద్ధి కలదు. ఎన్నో దశాబ్దాలుగా మంగంపేట ఖనిజ సంపద విదేశాలకు తరలివెళ్ళుతూ...విదేశి ఆధాయాన్ని చేకూర్చుతుంది. అలాగే ఖరీదైన ఎర్రచందనం కూడా విస్తారంగా లభిస్తుంది. వీటితో పాటు మామిడి, బొప్పాయి, అరటి, వేరుశనగ, పసుపు, పొద్దుతిరుగుడు, తమలపాకు, నువ్వుల పంటలు, చీని, బత్తాయి నర్సరీలు తదితర ఉద్యాన పంటలకు ఈప్రాంతం ప్రసిద్ధి. వ్యవసాయ ప్రాధాన్యతను గుర్తించి రైల్వేకోడూరులో డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం (హార్టికల్చర్ యూనివర్శిటీ) స్థాపించడం జరిగింది.

రైల్వే కోడూరు తిరుపతిజిల్లాలో కలపడం ద్వారా పరిపాలనా సౌలభ్యం సులభతరం కానున్నది. కోడూరు నియోజకవర్గం వేగవంతంగా అభివృద్ధి జరగనున్నది. యువతకు మెరుగైన ఉపాధి అకాశాలు రానున్నాయి. విద్య, వైద్యం మరింత చేరువ అవుతాయని ప్రజల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

తిరుపతితో రైల్వేకోడూరు కలయిక...
ప్రజలకు వేగవంతమైన పాలన లక్ష్యం : కలెక్టర్

జిల్లా పునర్విభజన అనంతరం పరిపాలన వ్యవస్థను మరింత వేగవంతంగా సులభంగా ప్రజలకు అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ స్పష్టం చేశారు. గతనెల 31న తిరుపతి జిల్లాలో కలిసిన రైల్వే కోడూరు నియోజకవర్గంలోని కోడూరు తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌తో కలిసి సందర్శించి, మండలస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు, చిట్వేలి, పుల్లంపేట, ఓబులవారిపల్లి, రైల్వేకోడూరు మండలాలను పూర్తిగా తిరుపతి జిల్లాలో కలిపిందని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం గెజిట్ విడుదల చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 76 సచివాలయాలు అన్ని ప్రభుత్వ శాఖల రికార్డుల్లో జిల్లా పేరును తిరుపతిజిల్లాగా మార్చాలని సంబంధిత పైళ్ళను వెంటనే తిరుపతి జిల్లా కార్యాలయాలకు బదిలీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గత నెల 31 నుంచే రైల్వేకోడూరు సంబంధిత పరిపాలన మొత్తం తిరుపతి జిల్లా పరిధిలో పూర్తిస్థాయిలో ప్రారంభమవుతుందన్నారు. జిల్లాలో బౌండరీలు మారినప్పటికీ ప్రభుత్వ పాలనా విధానం యధాతథంగా కొనసాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు దగ్గరగా, వేగంగా సేవలు అందించడమే జిల్లా పునర్విభజన ప్రధాన లక్ష్యమన్నారు.పెండింగ్ పైళ్లను వెంటనే సంబంధిత మండలాలు, డివిజన్లు, కలెక్టరేట్‌కు తరలించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ-ఆఫీసు విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ భవనాల్లో జిల్లా పేరు మార్పు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపడంతో ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ అన్నారు.

పక్కాగా రహదారి నిబంధనలు అమలు

– మాసోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త: రహదారిపై ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలను పక్కాగా పాటించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్ గురువారం జాతీయ రహదారి మాసోత్సవాలను ప్రారంభించి గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ రహదారిపై వాహనాలను జాగ్రత్తగా నడపడం ద్వారా ప్రమాదాలకు అడ్డుకట్ట వేయవచ్చునన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 90 శాతం రహదారి నిబంధనలు పాటించకపోవడం వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు జనవరి 1 నుండి 31వ తేదీ వరకు జరుగుతాయని, ఈ నెల రోజుల పాటు రహదారి భద్రతా నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ వర్గాల ప్రజలకు, వాహన చోదకులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ నిరంజన్‌రెడ్డి, ఇతర రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా నూతన సంవత్సర వేడుకలు

బంగారుపాళ్యం, జనవరి 1 ప్రభాతవార్త:

నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. బంగారుపాళ్యం రాజా వీధిలో వెలసిన గ్రామ దేవత ముత్యాలమ్మకు ప్రత్యేక అలంకరణ చేపట్టారు. ఆలయంను వివిధ పుష్పాలు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరణ చేసి అమ్మవారికి మంగళహారతులు చేపట్టారు. ఈ అలంకరణకు ఉభయదారులుగా బంగారుపాళ్యంకు చెందిన చందు మినరల్ వాటర్ యాజమాని మోహన్ వ్యవహరించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఉచితంగా ప్రసాదాలు అందజేశారు. ఇందులో మాజీ జడ్పీ చైర్మన్ కుమార్‌రాజా, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. స్వయంభూ శ్రీ మొగిలీశ్వరాలయంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు చేపట్టారు. ఉదయం నుండి స్వామి వారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో బారుతు తీరారు. ఆలయ ధర్మకర్త ఎంబి విజయకుమార్, ఇఓ మునిరాజులు భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేశారు. కళ్యాణ్ అభయ ట్రస్ట్ సభ్యులు ఉచితంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

అనాథ పిల్లలు, వృద్ధులతో ఎస్పీ నూతన సంవత్సర వేడుకలు

చిత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త:

అనాథ పిల్లలు, వృద్ధులతో కలిసి ఎస్పీ తుషార్ డూడి గురువారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు. చిత్తూరు తపోవనంలోని అనాథ పిల్లలు, వృద్ధులతో కలిసి ఎస్పీ తుషార్ డూడి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలతో సంతోషంగా ముచ్చటించిన ఎస్పీ తుషార్ డూడి వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. సంకల్పం, క్రమశిక్షణ, కష్టపడి చదివితే జీవితంలో తప్పకుండా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని పిల్లలను ఎస్పీ ప్రోత్సహించారు. కార్యక్రమంలో చిత్తూరు డిఎస్పీ సాయినాథ్, వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్, టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య, ఈస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన షణ్ముగం

చిత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త:

కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం మాజీ టౌన్ బ్యాంకు చైర్మన్ షణ్ముగం కలెక్టర్ సుమిత్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే షణ్ముగం కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు బోకె అందజేసి సన్మానిం చారు. అలాగే మాజీ టౌన్ బ్యాంకు చైర్మన్ షణ్ముగం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులను వారి కార్యాలయాల్లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నేడు ప్రజా దర్బార్

యాదమరి, జనవరి 1 ప్రభాతవార్త:

యాదమరి ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ దృష్టికి తీసుకెళితే వాటిని ఎమ్మెల్యే పరిశీలించి అధికారులతో చర్చించి అక్కడికక్కడే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరు హాజరు కానున్నారు.

మాజీ జడ్పిటిసి బాబిరెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ

పూతలపట్టు, జనవరి 1, ప్రభాతవార్త

పూతలపట్టు మండలంలో ఉన్న తలపల్లపల్లి మాజీ జడ్పిటిసి బాబిరెడ్డి స్వగ్రామం నందు మర్యాద పూర్వకంగా 70 మందితో కలిసి గజమాలతో ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు పాటూరు మాజీ సర్పంచ్ ఆంజనే యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోపాటూరు పంచాయతీ మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ వేణు, పుత్ర మద్ది మాజీ డీలర్ నాగరాజు, గుర్రంపేట చంద్ర, రెడ్డప్ప, దిల్లీపు, మోహన, శ్రీనివాసులు, ముస్లిం నాయకులు రఫీ, అరుణ్, కాశి, ఎర్ర చెరువుపల్లి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి ఎస్ఐగా రవిప్రకాష్ రెడ్డి

చంద్రగిరి, జనవరి 1 ప్రభాతవార్త:

చంద్రగిరి సబ్ ఇన్‌స్పెక్టర్ రవిప్రకాష్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. అన్నమయ్య జిల్లా నుండి చంద్రగిరికి బదిలీపై ఆయన డిఎస్పీ ప్రసాద్‌ను, సిఐ సురేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో స్టేషన్‌లో పనిచేస్తున్న ఆయనను కలసి పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిఎస్పీ, సిఐ పర్యవేక్షణలో శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు సేవలందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రజలకు పోలీసులకు స్నేహపూర్వక వాతావరణంలో సేవలందించేందుకు తనవంతు కృషి చేయనున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్

తిరుపతి హెల్త్, జనవరి 1, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల ప్రిన్సిపల్, తిరుపతి అధ్యక్షులు, అదనపు వైద్య విద్య సంచాలకులు డాక్టర్ రవి ప్రభు నూతన సంవత్సరం సందర్భంగా ఆయన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రతి ఒక్క వైద్య విద్యార్థి పేద రోగులకు ఉత్తమమైన వైద్యం అందించాలని, అదేలాగా ఉత్తమమైన వైద్యులుగా సంఘంలో మీరు రాణించాలని వైద్య విద్యార్థుల ఉద్దేశించి ఆయన తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా జిల్లా కలెక్టర్ కలిసిన రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జె రాధ, ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీల దేవి, మరియు ఎస్‌వి వైద్య కళాశాల పిఆర్‌ఓ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కాలమాన పట్టిక కలెక్టర్‌చే ఆవిష్కరణ

తిరుపతి హెల్త్, జనవరి 1, ప్రభాతవార్త

ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏటుకూరి గిరిబాబు, తిరుపతి జిల్లా అధ్యక్షులు వీర కిరణ్, జిల్లా గౌరవ అధ్యక్షులు కే.సి. సుబ్రహ్మణ్యం, జనరల్ ఆసుపత్రి బ్రాంచ్ ప్రెసిడెంట్ విఆర్ మోహన్, బ్రాంచ్ కోశాధికారి కిరణ్, నాయకులు లోకేశ్వర్ నాయుడు, మురళి,పాల్గొన్నారు.

నూతన యేడాదిలో శ్రీవారి సేవలో ప్రజాప్రతినిధులు

తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:

నూతన ఆంగ్లసంవత్సరం ఆరంభంలో గురువారం ఉదయం చిత్తూరు ఎంపి డాక్టర్ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి ఎంఎల్ఎ పులివర్తినాని, ఎంఎల్‌సి బల్లికల్యాణచక్రవర్తి దర్శించుకున్నారు. తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

శ్రీ తిరుపతి గంగమ్మ నాగపడిగకు లక్ష విరాళం

కుప్పం,జనవరి 1 ప్రభాతవార్త

కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ అమ్మవారికి తొమ్మిది తలలతో ముప్పై కిలోలతో చేపట్టిన నాగ పడిగల కోసం శ్రీ విష్ణు గ్రూప్స్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ బిఎం దయానిధి కుటుంబీకులు లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ బిఎంకె రవి చంద్రబాబుకు అందజేశారు.బిఎందయానిధికుటుంబీకులురేఖ,మోహిత కృష్ణ, లోహిత కృష్ణ పాల్గొన్నారు.

శాంతిపురం మండలానికి ఐఎస్ఓ సర్టిఫికెట్

శాంతిపురం,జనవరి1 ప్రభాతవార్త

నాణ్యమైన పరిపాలన సేవలు అందిస్తున్నందుకు గాను శాంతిపురం మండల ంకు ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జడ్పీ సిఇఓ రవికుమార్ నాయుడుల చేతులమీదుగా ఎంపిడిఓ పిఆర్ కుమార్ అందుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో సమన్వయం, అమలు పర్యవేక్షణ, పరిపాలన నియంత్రణ తదితర కార్యక్రమాల పనితీరును పరిశీలించి ఐఎస్ఓ సర్టిఫికెట్ రావడం పట్ల జిల్లా కలెక్టర్, సిఇఓ హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నాణ్యత పాటించాలని ఎంపిడిఓకు సూచించారు.

ఉపాధ్యాయ సంఘ కేలండర్ల ఆవిష్కరణ

రామకుప్పం, జనవరి 1 ప్రభాతవార్త

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర కేలండర్‌ను నేతలు, ప్రజాప్రతినిధులు ఆవిష్కరిం చారు. విజలాపురంలో జిల్లా కార్యదర్శి నాగేశ్వర్ అధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. నేతలు ఆనందరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రవిరెడ్డి, నందారెడ్డి, నాగభూషణం, బాలకృష్ణ, బాలరాజు, సుబ్రి, కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాస కళ్యాణోత్సవం

గుడుపల్లె,జనవరి 1 ప్రభాతవార్త

మండలకేంద్రమైన గుడుపల్లెలో నెలకొన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఆంగ్ల నూతన ఏడాది సందర్భంగా స్వామివారి కళ్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈసందర్భంగా సా వమివారిని, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను విశేషంగా అల ంకరించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణోత్సవంను కమనీయంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

గుడుపల్లె, జనవరి 1 ప్రభాతవార్త

మండలంలోని గుడికొత్తూరు వద్ద గురువారం తెల్లవారి జరిగినరోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకువివరాలిలా.. శాంతిపురం మండలం వెంకటాపురంకు చెందిన సోమశేఖర్ (21) బెంగళూరుకు ఉపాధి నిమిత్తం వెళ్లేవాడన్నారు. గురువారం తెల్లవారి అతను టువీలర్‌లో ఇంటినుంచి కుప్పంకు బయలుదేరగా మార్గమధ్యంలో గుడికొత్తూరు వద్ద గుర్తు తెలియని వాహనంఢీకొనడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడన్నారు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా మృతి చెందాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి, ఎంపీ

కల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త

పులిచెర్ల మండలంలోని దేవళంపేట శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం నూతన సంవత్సర సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ఎమ్మెల్యే, ఎంపీ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఎంపీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు. ఫణి ప్రకాష్ శర్మ పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఎంపీపీ సురేంద్ర, నాథరెడ్డి, సర్పంచ్ నాగమ్మ, కోదండయ్య, వైసీపీ నాయకులు గోవింద్ రెడ్డి, రాణి దంపతులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరానికి ఆలయాలు కిటకిట

సదుం జనవరి 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని వివిధ దేవాలయాలు గురువారం నూతన సంవత్సరానికి గాను భక్తుల తో కిట కిట లాడాయి. ఈ సందర్భంగా నూతన సంవత్సర వేడుకలు ఘ నంగా నిర్వహించేందుకు ఆలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. బూరగమందలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం లో టిటిడి ఆధ్వర్యంలో, కొత్తపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాలు ఆలయంలో, పాలమంద శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, సదుంలోని శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలోను, సుబ్రమణ్య స్వామి వారి ఆలయం లోనూ, శ్రీ సాయిబాబా ఆలయంలో, ఎర్రతివారిపల్లెలోని బురుజు కొండపై వెలసిన అయ్యప్ప స్వామి వారి ఆలయంలోనూ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి దర్శించుకొన్నారు. ఇందుకుగాను ఆలయాలను రకరకాల విద్యుత్ దీపాలతో అలంకరిం చారు. ఎర్రతివారిపల్లెకు పీలేరు ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పుంగునూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, మాజీ ఎంపీ రెడ్డప్ప, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి, చౌడేపల్లె ,పుంగనూరు, సదుం, పులిచెర్ల, సోమల, రొంపిచర్ల ,మండలాల నాయకులు పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, చి చిలి పురుషోత్తం రెడ్డి, అక్కిసాని భాస్కర్ రెడ్డి, కొండవీటి నాగభూషణం, రెడ్డప్ప రెడ్డి, నాగేశ్వ ్రావు,పాల్గొన్నారు.

తవణంపల్లెలో ఘనంగా సంవత్సరాది వేడుకలు

తవణంపల్లె, జనవరి 1 ప్రభాతవార్త:

ఆంగ్ల నూతన సంవత్సరాది వేడుకలను గురువారం మండల ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మంగళవారం అర్ధరాత్రి 12.30 గంటలకు పలు గ్రామాలలో యువకులు కేక్‌లు కటౌచేసి బాణాసంచా పేలుస్తూ పెద్ద ఎత్తున కేరింతలు కొడుతూ 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఇదిలా వుండగా నూతన సంవత్సరాది సందర్భంగా మండలంలోని ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. ప్రతి గ్రామంలోనూ భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం నుండి రాత్రి వరకు చిన్నా పెద్దా తేడా లేకుండా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ మిఠాయిలు పంచుతూ నూతన సంవత్సరాది వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

అర్ధగిరిలో కిక్కిరిసిన భక్తుల రద్దీ

తవణంపల్లె, జనవరి 1 ప్రభాతవార్త:

నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో గురువారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్ధగిరి శ్రీవీరాంజనేయ స్వామి ఆలయం కిక్కిరిసింది. ప్రతి ఏటా నూతన సంవత్సరం జనవరి 1న అర్ధగిరి ఆలయ దర్శనార్థం భక్తులు పెద్దఎత్తున తరలి వస్తుంటారు. ఈమేరకు గురువారం స్వామివారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలిరావడంతో ఆలయం ఉదయం నుండి రాత్రి వరకు భక్తులతో కిటకిటలాడింది. ఈమేరకు ఆలయ ఈఓ ఇ.మునిశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచారు ్యలు, అర్చకులు వేకువజామున ఆలయంలో స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. దేవాదాయశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు అర్ధగిరి ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాటుకు స్వస్తి పలికారు. ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు,సిబ్బంది ఏర్పాట్లును పర్యవేక్షించారు. ఇదిలా వుండగా ఆరగొండలో వెలసిన శ్రీకోదండరామస్వామి ఆలయంలో నూతన సంవత్సరాది వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.ఈసందర్భంగా ఆలయఅర్చకులు ప్రసాద్‌స్వామి ఆధ్వర ్యంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

నేటి నుంచి భూ హక్కు పత్రాల పంపిణీ

సదుం, జనవరి 1 ప్రభాతవార్త

సదుం మండలంలో శుక్రవారం నుంచి భూహక్కు పత్రాల పంపిణీపై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ ప్రమీల తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఈ నెల రెండవ తేదీ అమ్మగారి పల్లె, 79వ చింతమాకుల పల్లె ,మూడున నడిగడ్డ ,ఊటుపల్లె ఐదవ తేదీ సదం, చెరుకువారిపల్లె, ఆరున బురగమంద, కంభంవారి పల్లె, ఏడున ఎర్రాతివారి పల్లె తాటికుంటపాలెం, 8వ తేదీ తిమ్మానయని పల్లె గ్రామ సచివాల వద్ద ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. పట్టాదారు పాస్ పుస్తకాలు భూహక్కు పత్రాలు పంపిణీ చేయనన్నట్లు చెప్పారు. సంబంధిత రైతులు వచ్చి భూహక్కు పత్రాలు తీసుకోవాలని తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దుకునేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ఘనంగా ఆంగ్ల నూతన ఏడాది వేడుకలు

కుప్పం,జనవరి 1 ప్రభాతవార్త

ఆంగ్లనూతన సంవత్సరాది వేడుకలను ప్రజలు కుప్పంలో ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ పరిధిలోని లక్ష్మీపురం శ్రీ వరదరాజస్వామి ఆలయంలో ఉదయం నుంచే భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.అలాగే స్థానిక గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయం సైతం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల తాకిడితో కన్పించింది. ప్రసన్న శ్రీ ముత్తుమారెమ్మ అమ్మవారు తొమ్మిది తలల నూతన నాగపడిగ అలంకరణతో భక్తులకు దర్శనమి చ్చారు. అలాగే కుప్పం పట్టణంలోని వివిధ ఆలయాలతో పాటు గుడుపల్లె మండలం మల్లప్ప కొండ శ్రీ మల్లేశ్వరాలయం, కంగుంది దుర్గంపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వరాలయం, శ్రీ బేటరాయస్వామి ఆలయం, నూలుకుంట కొండపై ఉన్న ఆలయాల్లో విశేష పూజలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వాహకులు చేపట్టారు. మల్లప్పకొండకు కుప్పం ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడిపారు.

శాంతిపురం : మండలంలో ఆంగ్లనూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శాంతిపురంలోని శివాలయం, రాళ్లబూదుగూరు శ్రీ కోదండరామస్వామి ఆలయం, వెంకటేశ్వరాలయం, అబకల దొడ్డి శివాలయం, తుమ్మిశి, బోయనపల్లి, ఎంకెపురం శివాలయాలతో పాటు వివిధ ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు, నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున చేరుకుని దర్శించ ుకున్నారు.

వి.కోట : మండలంలో ప్రజలు ఆ ంగ్లనూతన సంవత్సరాదినిఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కిటలాడాయి. శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ ఆంజనేయస్వామి ఆలయం, కృష్ణమ్మ కొండ ఆలయం భక్తులతో నిండాయి. పలువురు ప్రజలు సమీపంలోని కర్ణాటక కోటిలింగాల ఆలయంకు వెళ్లి ప్రత్యేకపూజలు చేశారు.

స్కూటర్‌ను ఢీకొన్న కారు - వ్యక్తి మృతి

చౌడేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త

స్కూటర్‌ను కారు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మండలంలోని పంచాయతీ కేంద్రం ఎ.కొత్తకోటకు చెందిన కుమ్మర వెంకట్రమణ(62)వ్యవసాయం చేసుకొంటూ జీవిస్తున్నాడు. ఈక్రమంలో సొంత పనుల నిమిత్తం చౌడేపల్లికి స్కూటర్‌పై బయలుదేరాడు. గ్రామంలోనే చంద్రమౌళీశ్వరస్వామి ఆలయ వద్దగల మలుపులో తిరుగుతుండగా ఎదురుగా వస్తున్న కర్ణాటకకు చెందిన కారు స్కూటర్‌ను ఢీకొన్నది. ఈప్రమాదంలో వెంకట్రమణ అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు శివకుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృత దేహాన్ని శవ పరీక్ష నిమిత్తం పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

వైష్ణవీదేవీ ఆలయంలో త్రయోదశి పూజలు

చౌడేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త

మండలంలోని పుదిపట్ల వైష్ణవీదేవి ఆలయంలో త్రయోదశి సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో వివిధ రకాల పుష్పాలతో ఆలయాన్ని అలంకరించారు. ఉదయాన్నే అమ్మవారికి పంచామృతాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. బండ్లపల్లి కృష్ణారెడ్డి, సుమిత్రమ్మలు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్‌కుమార్‌రెడ్డి భక్తులకు తీర్థ ప్రసాదాలందించాడు.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

బైరెడ్డిపల్లి జనవరి 1 ప్రభాతవార్త

బైరెడ్డిపల్లి మండల కేంద్రానికి చెందిన మొగసాల కుటుంబీకులు మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం రాత్రి ఆయన నివాసానికి చేరుకున్న మొగసాల కుటుంబీకులు, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, డీసీసీబీ చైర్మన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి, జిల్లా ఎంపీపీ అధ్యక్షులు ఎం. రెడ్డప్పలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొంటూ, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

ఎంఎల్ఏకు శుభాకాంక్షలు తెలిపిన బైరెడ్డిపల్లి నాయకులు

బైరెడ్డిపల్లి జనవరి 1 ప్రభాతవార్త

బైరెడ్డిపల్లి మండలం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పలమనేరు నియోజకవర్గం శాసన సభ్యులు ఎన్ అమర్నాథ్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. దుశ్శాలువ పూలమాలతో సత్కరించి కేక్ కట్ చేసి ఘనంగా నూతన సంవత్సరాన్ని జరపడం జరిగినది. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం అధ్యక్షులు కిషోర్ గౌడ్,నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గోపీనాథ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం

**కుప్పం

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

తిరుపతియూనివర్సిటీ, జనవరి 1 ప్రభాతవార్త

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ . రజని , అందరు అధ్యాపకులు మరియు నాన్ టీచింగ్ సిబ్బంది కలిసి వైస్ ఛాన్సలర్ బంగ్లాలో నూ తన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి 20205 లో జరిగినటువంటి అభివృద్ధి పను లను మరియు ప్రాజెక్టులను గురించి మాట్లాడి అదేవిధంగా 2026 గాను అందరూ కలిసి సమి ష్టిగా కృషి చేసేదానికి దిశా నిర్దేశం చేసి చేరుకోవాల్సినటువంటి లక్ష్యాలను, గమ్యాలను ప్రస్తావిం చారు. ప్రొఫెసర్ ఎన్ . రజనిమాట్లాడుతూ మహిళా వర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి అందరికీ ధన్యవాదాలు తెలిపారు . కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్ ప్రొ బి యన్ నీలిమ గత సంవత్సరం జరిగినటువంటి అభివృద్ధిని ఒక డాక్యుమెంట్ రూపంలో పొందుపరిచి , అందరి అధ్యాపకులతో వాటిని షేర్ చేసుకున్నారు . అలాగే వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమ 2026 , మొదటి ఇష్యూ జ్యనవి) జర్నల్ ను లాంచ్ చేసారు . ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్స్ , విభాగాధిపతులు , అధ్యా పకులు , మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సి.ఆర్.రాజన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

– అభిమానం, ఆత్మీయత, ఐక్యతకు ప్రతీకగా నూతన సంవత్సర వేడుకలు

తిరుచానూరు జనవరి 1 ప్రభాతవార్త

రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్, మాజీ చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సి.ఆర్. రాజన్‌కు నూతన సంవత్సర సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆయన నివాసం బందు మిత్రులు,అభిమానులు ,రాజకీయ ప్రముఖులతో సందడిగా మారింది.ఈ సందర్భంగా సి.ఆర్. రాజన్ తో పాటు ఆయన సతీమణి నిర్మలా రాజన్ , కుమారుడు సినీ హీరో సి.ఆర్. తేజేశ్వర్ ను అభిమానులు, కూటమి పార్టీ నాయకులు, వివిధ రాజకీయ, సామాజిక సంఘాల ప్రముఖులు, పంచాయతీ అధికారులు, సిబ్బంది ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.తిరుచానూరు కూటమి పార్టీ నాయకులు మునిరత్నం రెడ్డి, శేషాద్రి, సురా బాలాజీ, కిషోర్ రెడ్డి, హరిరామ్, సూర్య, దామినేడు రమేష్, విజయ్ కుమార్, సుభాకర్ తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ త్రిమూర్తి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి డైరెక్టర్ విజయ్ కుమార్, స్పోర్ట్స్‌మన్, మీడియా చిత్తూరు పార్లమెంట్ కన్వీనర్ ఉదయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సుమతి, మాజీ సర్పంచ్ మరియు మార్కెటింగ్ డైరెక్టర్ జైపాల్, గుణ రివర్ చైర్మన్ డి.సి. వెంకటరమణ (అడ్వకేట్), వినాయకం వన్నెకుల క్షత్రియ జిల్లా కార్యదర్శి, బీజేపీ నాయకులు సునీల్, పాండియన్ తదితరులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా గజ్జపూజ వేడుకలు

దుర్గసముద్రం జగనన్నకాలనీలో భక్తిశ్రద్ధలతో గంగమ్మ పూజలు

తిరుపతిరూరల్, జనవరి 1 ప్రభాతవార్త:

వైకుంఠ ఏకాదశి నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా దుర్గసముద్రం జగనన్నకాలనీలోని గుండా లమ్మ ఆలయంలో గురువారం ఘనంగా గజ్జపూజ వేడుకలు నిర్వహించారు. ప్రత్యేకపూజలే, అర్చనలు, అభిషేకాలతో ఆలయం భక్తిశ్రద్ధలతో కళకళలాడింది. గురువు అనిల్ సారథ్యంలో శిక్షణ పొందిన కోలాటం కళాకారులు నిర్వహించిన గజ్జపూజలు, కోలాటాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ సేవకులు కామసాని నరసింహారెడ్డి రత్నమ్మ దంపతుల ఆధ్వర్యంలో అర్చకులు శ్రీరామస్వామి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన భజనలు, కోలాటాలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో తిరుచానూరు వ్యవసాయ కమిటీ చైర్మెన్ మౌనికమునిశేఖర్, నంది అవార్డు గ్రహీత చక్రధర్ సిద్దాంత్, గాజుల రవిప్రసాద్, పత్తి మోహన్, గుణసుందరి, బాబురాయల్ తదితరులు పాల్గొన్నారు.

డిఈఓ చేతులు మీదగా ఎస్ఎల్‌టిఎ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుపతి విద్య, జనవరి 1 ప్రభాతవార్త

తిరుపతి జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్ కుమార్ ఎస్ఎల్‌టిఏ జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్ ఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం కె.వి.ఎన్ కుమార్‌కు రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ తిరుపతి జిల్లా నేతలు దుశ్శాలువా కప్పి, పండ్లు, పుష్పగుచ్చాన్ని అందజేసి ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎల్‌టిఏ నేతలు జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ తులసీరామ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి కాటయ్య,రాష్ట్ర కార్యదర్శి ఆర్ పట్టాభిరామయ్య, జిల్లా సహాధ్యక్షురాలు జే స్వర్ణలత, జిల్లా సంయుక్త కార్యదర్శి పి సహదేవుడు, జిల్లా ఉపాధ్యక్షులు పి గిరిబాబు, ఎ.భారతి, జిల్లా కార్యదర్శి టి. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

స్ప్రింగ్ ఫెస్ట్ 2025లో ఎమరాల్డ్స్ విజయకేతనం

తిరుపతి విద్య, జనవరి 1 ప్రభాతవార్త

నంద్యాల శ్రీ రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్ప్రింగ్ ఫెస్ట్ 2025లో తిరుపతి స్థానిక ఎల్ఐసి రోడ్డులో ఉన్న ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల డైరెక్టర్లు విశ్వనాథ్,గిరిధర్‌లు తెలిపారు. ఈ పోటీలలో తమ కళాశాలలో ద్వితీయ సంవత్సర బిబీఏ చదువుతున్న కావ్య ప్రతిష్టాత్మకమైన యంగ్ మేనేజర్ అవార్డును, జశ్వంత్, పవన్ , శ్రీవంత్‌లు బిజినెస్ క్విజ్‌లో ప్రథమ స్థానం సాధించినట్లు తెలియజేస్తూ విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమములో ఉపసంచాలకులు మునిరత్నం, జానకిరామ్. శ్రీనివాసులు , నాదముని, ఉపాధ్యాయులు, జాషువా, భానుకిరణ్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ నిలయంలో నూతన సంవత్సర వేడుకలు

45 మందికి పైగా వృద్ధులకు ఒకేసారి పుట్టినరోజు వేడుకలు.

తిరుపతి విద్య,జనవరి 1 ప్రభాత వార్త

శ్రీ లక్ష్మీ నరసింహా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఆదర్శ నిలయం వృద్ధాశ్రమంలో నూతన సంవత్సరం సందర్భంగా గురువారం హృదయాన్ని హత్తుకునే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ఆశ్రమం లో నివసిస్తున్న 45 మందికి పైగా వృద్ధులు , ప్రత్యేక అవసరాలున్న వ్యక్తుల పుట్టినరోజులను ఒకేసారి జరుపుతూ, నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించారు. చాలామందికి తమ పుట్టినరోజు ఎప్పుడో కూడా తెలియని పరిస్థితుల్లో ఉన్నవారి కి,ప్రతి సంవత్సరం జనవరి 1న అందరి పుట్టినరోజును కలిపి జరుపుకోవడం ఆదర్శ నిలయం ప్రత్యేకతగా నిలుస్తోంది.ఈ సందర్భంగా కేక్ కట్ చేయడం, దీపాలు వెలిగించడం, ప్రేమతో మాటలు చెప్పడం, వృద్ధులతో కాసేపు మమేకమవడం వంటి కార్యక్రమాలు నిర్వహించడంతో ఆశ్రమం మొత్తం ఆనందం, ఆప్యాయతతో నిండిపోయింది. ఆశ్రమ వ్యవస్థాపకురాలు సైద్యమ్మ శైలజ మాట్లాడుతూ నూతన సంవ త్సరం రోజున ఒకేసారి 45 మందికి పైగా వృద్ధుల పుట్టినరోజులను జరుపుకోవడం ఎంతో ఆనం దంగా, హృదయాన్ని తాకే అనుభూతి. ఇది మా ఆశ్రమం తరఫున వారికి ఇచ్చే చిన్న కానుక మాత్రమే. వృద్ధుల చిరునవ్వులుమాకుకొత్త సంవత్సరం ప్రారంభించేందుకు కొత్త ఉత్సాహాన్ని, శక్తిని ఇస్తాయి" అని తెలిపారు.

ఎస్వీయూ రిజిస్ట్రార్ ను కలసిన స్కౌట్ అండ్ గైడ్స్ స్టేట్ టీమ్

తిరుపతి విద్య, జనవరి 1 ప్రభాతవార్త

స్కౌట్ అండ్ గైడ్స్ స్టేట్ ఛైర్మన్ పుల్లూరు దయాకర్ అండ్ టీమ్ గురువారం పలువురు అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాం క్షలను తెలియజే శారు. ఇందులో భాగంగా ఎస్వీ ఎల్ సుబ్బరాయుడు, ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతినాయుడు, ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవిప్రభువును వారు కలిసి పుష్పగుచ్చం అంధించి ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ ప్రజా సేవేలక్ష్యంగా విద్యార్థులను సంఘ సేవలో భాగస్వామ్యులను చేసేందుకు స్కౌట్ అండ్ గైడ్స్ టీమ్ నిర్విరామ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కమిషనర్ తుంగ శ్రీకాంత్, జిల్లా ఇంచార్జి నజమా, పెద్ద సంఖ్యలో స్కౌట్ మాస్టర్లు పాల్గొన్నారు.

కేవీబీ పురం మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన తనూజ

కేవీబీ పురం, జనవరి 1 ప్రభాతవార్త:

కేవీబీ పురంలో తహసీల్దార్ కార్యాలయంలో నూతన తహసీల్దార్‌గా తనూజ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నూతన తహసీల్దార్ తనూజ మాట్లాడుతూ సేవలు అందించడంలో ప్రజలకు ముందు ఉంటానని, ఎప్పుడైనా కార్యాలయంలోకి ఏ సమస్య అయినా వస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆమె పేర్కొన్నారు. రెవెన్యూ సేవలను ప్రజలకు అందించే విధంగా చొరవ చూపుతానని తెలిపారు. ఆమెతో పాటు డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు కరుణాకర్, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

కేవీబీ పురంలో వైసీపీ నేతలు నూతన సంవత్సర వేడుకలు

కేవీబీ పురం, జనవరి 1 ప్రభాతవార్త:

2026 నూతన సంవత్సర సందర్భంగా ప్రజలందరూ సంతోషంతో ఉండాలని చిత్తూరు జిల్లా వైసీపీ పార్టీ ఉపాధ్యక్షుడు జి.ధనంజయులురెడ్డి, వైసీపీ పార్టీ సీనియర్ నేత తాటిపర్తి దశరథరామ్‌రెడ్డి నేతృత్వంలో కేవీబీ పురం మండల కేంద్రంలో నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా 2025కు వీడ్కోలు పలుకుతూ 2026కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు సాంస్కృతిక విభాగ జిల్లా అధ్యక్షుడు శాస్త్రిరాజు, స్థానిక సర్పంచ్ గిరిబాబు, గోవర్ధన్‌రెడ్డి, బీసీ నేత హరిబాబు, అశోక్‌రెడ్డి, బాబుయాదవ్, గోపి, ఆరువేలు, బాషా, హరి తదితర నేతలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శివయ్య సేవలో గుంతకల్ ఎంఎల్ఏ

శ్రీకాళహస్తి,జనవరి 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం గుంతకల్ శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ప్రోటోకాల్ మేరకుదక్షిణ గోపురం వద్ద వేదపండితులతో జేఏ మహేష్‌రెడ్డి స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి అమ్మవాలర్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. తరువాత వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్చచనాలు తీర్థ ప్రసాదాలు అందించారు.ఆలయ అభివృద్ధి గురించి ఎంఎల్ఏ వాకబు చేసారు.

శివయ్యను దర్శించుకున్న హైకోర్టు జడ్జి

శ్రీకాళహస్తి,జనవరి 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం హైకోర్టు జడ్జి జస్టిస్ జ్యోతిర్మయి కుటుంబసభ్యులతో పూజలుజ రిపించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ప్రోటోకాల్ఎఇఓ మోహన్, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులచే స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయం దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో ప్రోటోకాల్ జడ్జిలు శ్రీనివాస్ నాయక్, కృష్ణప్రియ కోర్టు పర్యవేక్షకులు రవి,కోర్టు సిబ్బంది ఉన్నారు.

రహదారి భద్రతా మాసోత్సవాలతో చైతన్యం

తొట్టంబేడు,జనవరి 1 ప్రభాతవార్త

వాహన చోదకుల్లో చైతన్యం, అవగాహన కల్పించుటకు ప్రభుత్వ ఆదేశాల మేరకు 'రహదారి భద్రతా మాసోత్సవాలను' నిర్వహించనున్నట్లు మోటార్ వాహన తనిఖీ అధికారి బి.దామోదర్‌నాయుడు అన్నారు. గురుఉవారం ఆయన తన కార్యాలయంలో మాసోత్సవాలను ప్రారంభిస్తూ వాహన చోదకులకు పలు సూచనలు చేసారు.ఈ కార్యక్రమాలు నేటి నుంచి నెలాఖరు 31వరకు జరుగుతుందని వివరించారు. ఈ సమావేశాల్లో పలు ప్రాంతాల్లో వాహన చోదకులకు భద్రత గురించి వివరిస్తామన్నారు. నేడు రహదారులు చక్కగా ఉండటంతో వాహనాల జోరు పెరిగిందన్నారు.దాంతో ప్రమాదాలు కూడా అధికమౌతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రమాదాలను తగ్గించటమే లక్ష్యంగా పని చేస్తున్నామని వివరించారు. 'శిక్షణతో భద్రత,సాంకేతికత ద్వారా పరివర్తన' అనే నేపథ్యంలో నిర్వహిస్తున్నట్లు దామోదర్‌నాయుడు తెలిపారు. 2024తో పోల్చుకుంటే శ్రీకాళహస్తి పరిసరాల్లో 2015లో ప్రమాదాల సంఖ్య పెరిగిందని ఆయన వివరించారు.కారణం మనకు ఆరువరుసల రహదారులు అందుబాటులోకి రావటంతో యువత మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురౌతున్నారని ఆయన వివరించారు.

పవిత్రమ్మ జన్మదిన వేడుకలు:కదలి వచ్చిన క్యాడర్

వైకాపా కార్యాలయంలో సందడే సందడి . . .

శ్రీకాళహస్తి,జనవరి 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి వైకాపా కార్యాలయంలో గురువారం కార్యకర్తల సందడి హల్ చల్ కనబడింది. సుమారు 20 నెలల పాటు గుంభనంగా ఉన్న వైకాపా కార్యకర్తల్లో పవిత్రమ్మ జన్మదిన వేడుకలుజోష్ నింపింది. వివిధ వర్గాల కార్యకర్తలు,అభిమానులు ఒక్కసారిగా పార్టీ కార్యాలయానికి కదలి వచ్చారు.మొదట మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తన కుమార్తెకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయ ఆవరణలో పండగ వాతావరణం చోటు చేసుకుంది. మహిళా కార్యకర్తలు నాయకులు అధికంగా కనబడ్డారు.ఈ సందర్భంగా వచ్చిన క్యాడర్ జై జగన్, మళ్ళీ మధన్నే ఎంఎల్ఏ అంటూ నినాదాలతో కార్యాలయం హోరెత్తించారు.

యూనియన్లతో సన్మానాలు: ఎపిటిఎఫ్ క్యాలండర్ ఆవిష్కరణ

శ్రీకాళహస్తిజనవరి 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంట నూతన ఆంగ్ల సంవత్సర సంబరాలు చోటు చేసుకున్నాయి. వివిద యూనియ న్లకు అధ్యక్షులుగా గౌరవాధ్యక్షులుగా కొనసాగుతున్న అంజూరు తారక శ్రీనివాసులును ఆయా సంఘాల పూల మాలలతో దుశ్శాలువలతో ముంచెత్తారు.ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ యూనియన్ ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో యూనియన్ క్యాలండర్,డైరీలను అంజూరు శ్రీనివాసులుచే ఆవిష్కరింపజేసారు. కాగా ఎపియస్ఆర్‌టి ఎంప్లాయిస్ యూనియన్,శ్రీకాళహస్తి టైలర్స్ అసోసియేషన్ ,బలిజ సంఘ ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలుపుతూ భారీ ఎత్తున కేక్‌లు కట్ చేసి తమ శుభాకాంక్షలను తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఎపిటిఎఫ్ నాయకులు బి.మురళీకృష్ణ,జి.సుధాకర్, ఆర్‌గోపాల్, వేంకటేశ్వరరెడ్డి, హేమ కుమార్, భాస్కర్ హరినాద్,హేమంత్ మోహన్, చెంచురాజు, మునస్వామి ఎపిఎస్ఆర్‌టిసికిచెందిన పసుపులేటి శ్రీనివాసకుమార్, జిపిఎస్ ఆచారి, బియస్ఆర్ కుమార్, నరసింహులు, పిఎస్ ప్రసాద్, మూర్తి, కుప్పయ్య, టైలర్స్ అసోసియేషన్ నాయకులు షేక్‌చాన్‌బాషా, అవుల శ్రీనివాసులు, సుబ్రమణ్యం,అశోక్ వైకాపా నాయకులు పాల్గొన్నారు.

జనసేనచే అన్నదానం

తొట్టంబేడు, జనవరి 1 ప్రభాతవార్త

జనసేనకు చెందిన పేట బ్రదర్స్‌చే గురువారం దొక్కాసీతమ్మ స్ఫూర్తితో అన్నదానంను నిర్వ హిం చారు. శ్రీకాళహస్తిలోని ఆర్‌టిసి బస్టాండు సర్కిల్ లో ఏర్పాటు చేసిన కార్యక్ర మాల్లో వందలాది మంది నిరుపేదలు, ప్రయాణీకులు కడపు నింపుకున్నారు. డెప్యూటి సిఎం పవన్‌క ళ్యాణ్ ఆశయంలో భాగంగా ఆయన పిలుపు మేరకు ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. పవన్‌కళ్యాణ్ ఆదేశాలతో 73 వారాలుగా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమాల్లో పేట చంద్రశేఖర్, చిరంజీవి, నాదేండ్ల రాజేష్, హరి,గంధం శ్రీను, డాక్టర్ నక్క ప్రసాద్, ఆరీఫ్, మహర్షిరెడ్డి, యాసీన్‌బాషా, మహేష్, హరి,మణి, ప్రదీప్‌కుమార్, లక్ష్మణ్, రమేష్‌బాబు, ముని,చంద్ర, చందు,రాజా, సాయి,గోపి, జానీ గణేష్,సాయి గిరి,అనిల్ పేట శారద,నాయణగాయత్రిపవిత్ర,శరణ్య,నిర్మల,బత్తెమ్మ,దుర్గ, శంకుతలమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌చే ఎపిజిఇఎ-2026 క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుపతిరూరల్, జనవరి01 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎపిజిఇఎ) రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎపిజిఇఎ ప్రతినిధులు కలెక్టర్ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏపిజిఈఏ జిల్లా అధ్యక్షుడు వై.బి.ప్రసాద్‌రెడ్డి, జిల్లా సంఘ కార్యవర్గ సభ్యులు పురుషోత్తంరెడ్డి, బాలాజీరెడ్డి, మధుబాబు, రామచంద్ర, రాజేష్, నారెడ్డి కిరణ్, దుర్గప్రసాద్, లక్ష్మీకర్‌రెడ్డి, సునీల్‌దత్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

అభిమాన నాయకుడికి శుభాకాంక్షల వెల్లువ

తిరుపతిరూరల్, జనవరి 1 ప్రభాతవార్త:

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తిరుపతిరూరల్ మండలంలో వున్న పార్టీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆయన సతీమణి సుధారెడ్డిలు పాల్గొని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే నానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి నియోజకవర్గం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో అభిమానులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. నూతన సంవత్సరాదిన తనకు శుభాకాంక్షలు తెలియజేయటానికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే పులివర్తి నాని అప్యాయంగా పలకరించి, శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలకు వచ్చిన పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలకు, ప్రజలకు పసందైన అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి, మల్లంగుంట సింగిల్ విండో చైర్మెన్ మధుశేఖర్, అలిమినేని మధు, చిత్తూరు పార్లమెంట్ కార్యధర్శి చెఱుకుల పరంధామ యాదవ్, చంద్రముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాదారు పాసుబుక్‌లు పంపిణి

నింద్ర, జనవరి 01 ప్రభాతవార్త :

రీ సర్వే పూర్తి కాబడిన ఆరు రెవిన్యూ గ్రామాలకు సంబంధించిన ప్రభుత్వం రాజముద్రతో పట్టాదారు పాసుబుక్‌లను రైతులకు జనవరి 2వతేది నుంచి మంజూరు చేయబడునని నింద్ర తహాశీల్దారు ఈశ్వర్ తెలిపారు.గురువారం మండల కేంద్రంలో విలేకర్లు సమావేశంలో మాట్లాడుతూ రైతులు తమకు సంబందించిన పట్టాదారు పాసుబుక్‌లను జనవరి 2వతేది నుంచి 9వతేది వరకు గ్రామరెవిన్యూ అధికారులు కావనూరు, శ్రీరామాపురం, చవరంబాకం, పాదిరి, అగరం, ఆరూరు గ్రామ సచివాలయంలో అందుబాటులో వుంటారు. వారి వద్ద నుంచి పట్టాదారు పాసుబుక్ తీసుకోవాలన్నారు.

ఆలయాల్లో ఘనంగా ఆంగ్ల సంవత్సరాది వేడుకలు

నారాయణవనం, జనవరి 1 ప్రభాతవార్త :

గురువారం ఆంగ్ల సంవత్సరాది పర్వదినాన్ని పురస్కరించుకొని నారాయణవనంలో ప్రసిద్ధి చెందిన టిటిడి ఆలయాలు భక్తులతో కిటకిటలాడింది. ప్రధానంగా నారాయణవనంలో వెలసిన టిటిడి అనుబంధ ఆలయాలైన పద్మావతీదేవి సమేత కల్యాణవేంకటేశ్వరుని ఆలయం, ఆంజనేయస్వామి, చంపకవల్లీ సమేత పరాశరేశ్వరుని, భద్రకాళీ సమేత వీరభద్ర, సముదాయంలో వెలసిన శక్తివినాయక, మరగదవల్లీ సమేత అగస్తీశ్వరుడు, అవనాక్షమ్మ, తాతాసొరకాయులస్వామి, కైలాసనాథకోన, తుంబూరులోని తుంబూరీశ్వరుని, పాలమంగళం పాలీశ్వరస్వామి, శింగరికోనలోని లక్ష్మీనరసింహాస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధానంగా కల్యాణవేంకటేశ్వరుని ఆలయంలో తెల్లవారుజామున 2 గంటలకు ఆలయాన్ని తెరిచి శుద్ధి, నిత్యకైంకర్యపూజలతో పాటు తిరుప్పావై ప్రవచనంతో శ్రీవారిని మేల్కొల్పారు. సుగంధద్రవ్యాలతో అభిషేకం చేసిన 4గంటల నుంచి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు రాత్రి 8 గంటల వరకు కూడా భక్తుల రద్దీ మాత్రం తగ్గలేదు.

కైలాసనాథకోనకు పోటెత్తిన భక్తజనం

నారాయణవనం, జనవరి 1 ప్రభాతవార్త :

నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల సందడి నెలకొంది. ఆలయానికి స్థానికులే కాకుండా తమిళనాడు రాష్ట్రం నుంచి వేలాదిమంది భక్తులు తరలిరావడంతో కిటకిటలాడింది. భక్తుల స ంఖ్య అధికంగా రావడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కోనకు వివిధ వాహనాల్లో తరలి వచ్చిన భక్తుల నుంచి టోల్‌గేట్‌ను వసూళ్లు చేశారు. ఇసుకేస్తే రాలనంత జనంతో కోన పరిసర ప్రాంతం నిండిపోయింది. ఉదయం నుంచి భక్తుల సంఖ్యలో క్రమంగా పెరిగిపోవడంతో భక్తులకు, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ కార్యక్రమంలో కోన చైర్మన్ బాల చంద్ర నాయుడు, ఇఓ కృష్ణానాయక్, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సంవత్సరాధిని జరుపుకున్న క్రీస్తవసోదరులు

నారాయణవనం, జనవరి 1 ప్రభాతవార్త :

మండలంలో క్రైస్తవసోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో నూతన సంవత్సరాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా క్రైస్తవసోదరులు ఉదయన్నే స్నానాన్ని ఆచరించిన తర్వాత కొత్త బట్టలను దరించిన తర్వాత ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ప్రార్థన మందిరాలకు వెళ్లి ప్రార్థనలను భక్తిశ్రద్ధలతో చేశారు. మండలంలోని భీమునిచెరువులో చిన్న పిల్లలకు వివిధరకాల పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అంతకుముందు బుధవారం రాత్రి క్రైస్తవసోదరులు ప్రార్థన మందిరాలకు వెళ్లి ప్రార్థనలను చేశారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బాలాజీరెడ్డి

నాగలాపురం, జనవరి 1 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ సత్యవేడు నియోజకవర్గ కార్యక్రమ సమన్

ఉత్సాహంగా ఆంగ్ల సంవత్సరాది వేడుకలు

సూళ్లూరుపేట, జనవరి 1 ప్రభాతవార్త: నూతన ఆంగ్ల సంవత్సరాది వేడుకలను సూళ్లూరుపేటలో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలువురు కేకులు కట్ చేయడం, తమ అభిమాన నేతలను సన్మానించడం, వారికి శుభాకాంక్షలు తెలియజేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీని పలువురు పార్టీ నాయకులు, అధికారులు కలిసి సన్మానించారు. అలాగే టిడిపి నేత వేనాటి సతీష్‌రెడ్డిని పలువురు కలిసి సన్మానించారు. ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్‌ని, ఎఫ్ఎస్‌సిఎస్ ఎజి కిషోర్‌ని పార్టీ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

దద్దరిల్లిన నూతన సంవత్సర వేడుకలు

నాయుడుపేట, జనవరి 1 ప్రభాతవార్త: కొత్త సంవత్సర సందర్భంగా అభిమానులు, కార్యకర్తల సందడితో క్యాంప్ కార్యాలయం సందడి కోలాహలం నెలకొంది. భారీ కేకులు కట్ చేసి, ఒకరినొకరు శుభాకాంక్షలు తెలిపుకుంటూ నూతన సంవత్సరాన్ని ఘనంగా ప్రారంభించారు. సంబరాలతో, ఆత్మీయతతో కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకున్నారు.

ఎమ్మెల్యే ఇంటి నూతన సంవత్సర వేడుకలు

నాయుడుపేట, జనవరి 1 ప్రభాతవార్త: ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ, పార్థసారథి దంపతులకు తెలుగుదేశం పార్టీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం సూళ్లూరుపేట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొని ఎమ్మెల్యే దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, పార్థసారథి దంపతులకు శాలువాలు కప్పి, సన్మానించి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిరదవాడ నారాయణ, పాదర్తి ప్రకాష్ నాయుడు, మల్లాం రవికుమార్, ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు ,షేక్ రెహమాన్, షేక్ సులేమాన్, మకిరే చరణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరిని దర్శించుకున్న టిడిపి నేతలు

నాయుడుపేట, జనవరి 1 ప్రభాతవార్త : పట్టణంలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని గురువారం నాయుడుపేట పట్టణానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు దర్శించుకున్నారు. నూతన సంవత్సరాన్ని పరిష్కరించుకుని నాయుడుపేట హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు జివిఆర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పసల గంగా ప్రసాద్, జువలపాటి మస్తాన్ తదితరులు శ్రీ చెంగాళమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి అమ్మవారికి పూజలు చేసి వారిని ఆశీర్వదించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.

చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది

నాయుడుపేట, జనవరి 1 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని జనసేన పార్టీ కార్యాలయం నందు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్‌కు వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యంను వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి జి ఎస్ ప్రసాద్, సహాయ కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, ఔట్సోర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాస్ పుస్తకాలు పంపిణీ : తహశీల్దార్

కోట, జనవరి 1 ప్రభాతవార్త: భూసమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఎంపిక చేసిన గ్రామాల్లో రీసర్వే నిర్వహించింది. వివాదాల పరిష్కారం అనంతరం నిర్దేశించిన రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేయడానికి రంగం సిద్ధం చేసింది. శుక్రవారం నుంచి ఈ ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు తహశీల్దార్ కె.జయజయరావు తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు నాలుగు విడతలుగా రీసర్వే జరిగిందన్నారు. ఆయా గ్రామాల రైతులు అందుబాటులో ఉండి పాస్ పుస్తకాలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల సర్వేయర్ గోపీనాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో వేడుకలు

కోట, జనవరి 1 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు అధిష్టానం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఉమ్మడి నెల్లూరు జిల్లా తెలుగు దేశం పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు గండవరం సుష్మారెడ్డి అన్నారు. తిన్నెలపూడి గ్రామంలో కార్య కర్తల సమక్షంలో ఆమె కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. గ్రామ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోట పోలీసుస్టేషన్‌లో ఆమె కేక్‌ను ఎస్ఐ పవన్‌కుమార్ చేతులు మీదుగా కట్ చేయించారు.

వాడవాడలా నూతన సంవత్సర సంబరాలు

కోట, జనవరి 1 ప్రభాతవార్త: 2025 సంవత్సరానికి వీడ్కోలు, 2026 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కోట మండల ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మిత్రులతో కలిసి జ్ఞాపకాలు, గడిపిన క్షణాలు, కష్టనష్టాలు పంచుకున్నారు. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. యువత కేరింతలతో సందడి చేశారు. బేకరీలు, మిఠాయి, చికెన్, మటన్, మద్యం దుకాణాలు కొనుగోళ్లతో కళకళలాడాయి. ఎన్‌బికెఆర్‌లో పలువురు ఉద్యోగులు వాకాడులో ఉన్న కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఉద్యోగులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కోటలోని తెలుగుదేశం పార్టీ నాయకులు జలీల్ అహ్మద్‌కు, నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డికి, టిడిపి అధ్యక్షులు పలగాటి భాస్కర్‌రెడ్డికి ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మండలంలో నూతన సంవత్సర వేడుకలు

ఓజిలి, జనవరి 1 ప్రభాతవార్త: ఓజిలి మండలంలో నూతన ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు వేడుకలు జరుపుకున్నారు. ఆయా పార్టీల నాయకులకు కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్‌ను ఓజిలి మండల టిడిపి నాయకులు ఎద్దల ధనంజయరెడ్డి, కురుగొండ సహకార సంఘం డైరెక్టర్ అలిమిలి మల్లికార్జునరెడ్డి కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.

మాజీ ఎమ్మెల్యే కు సన్మానం

ఓజిలి, జనవరి 1 ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు వైసీపీ ఓజిలి మండల నాయకులు కొండూరు దామోదర్‌రాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను కలిశారు. ఆయనతో పాటు పందంరాజు, కృష్ణయ్యలు శుభాకాంక్షలు తెలియజేశారు.

పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

పెళ్లకూరు, జనవరి 1 ప్రభాతవార్త: ప్రభుత్వం రైతులు యొక్క భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడం కోసం భూముల రీ సర్వేలను చేపడుతున్న విషయం విధితమే. ఇందులో భాగంగా పెళ్లకూరు మండలంలోని రీ సర్వే పూర్తి చేసుకున్న జీలపాటూరు, ఆర్లపాడు, శేట్టిగుంట, పెన్నేపల్లి, తాల్వాయిపాడు, కానూరు, ఊడిపూడి గ్రామాలకు సంబంధించిన రైతులుకు ఈ నెల రెండో తేదీ నుంచి 9వ తేదీ వరకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల తహసిల్దార్ సిహెచ్ హరికృష్ణ తెలియజేశారు.

ఎమ్మెల్యేని కలిసిన పెళ్లకూరు మండల నాయకులు

పెళ్లకూరు, జనవరి 1 ప్రభాతవార్త: పెళ్లకూరు మండలానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ యువత గురువారం నాడు జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అదేవిధంగా ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య తో పాటు ఉచ్చూరు ప్రసాద్ రెడ్డి, కోట రమేష్ నూతలపాటి ప్రసాద్ నాయుడు, పరశురాం, రవి, చంద్ర పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వేడుకలు

గూడూరు, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరంలో గూడూరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నాపై ఎంతో ప్రేమతో శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కొత్త సంవత్సరంలో రాష్ట్రం నియోజకవర్గం ఇంకా అభివృద్ధి సాధించాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. టిడిపి నాయకులు కార్యకర్తలు పలువురు వ్యాపారస్తులు పలు శాఖల అధికారులు ఎమ్మెల్యే సునీల్ కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన సంవత్సరంలో గూడూరు ప్రజల ఆకాంక్ష నెల్లూరు జిల్లాలో కలపాలని ప్రభుత్వం మూడు మండలాలను నెల్లూరు జిల్లాలో కలుపుతూ నోటిఫికేషన్ విడుదల చేసిందని, దీనిపై ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధికారులు వ్యాపారస్తులు ప్రజలు పాల్గొన్నారు.

యంవిఐలను కలిసిన సిఐటియు

గూడూరు, జవనరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సర వేడుకలలో భాగంగా నెల్లూరు జిల్లా గూడూరులోని ఆర్‌టిఓ కార్యాలయంలో గురువారం రోజు ఎస్‌కె అజాద్ జాకీర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, కె. ప్రభాకర్, ఏయంవిఐ బి.శాంతి, ఏయంవిఐలను మర్యాదపూర్వకంగా కలిసి హృదయ పూర్వక నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి బివి రమణయ్య, యూనియన్ నాయకులు ఎస్. శేఖరయ్య, సయ్యద్ మీరాషా, కె.ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సాయి బాబాకు ప్రత్యేక పూజలు

గూడూరు, జనవరి 1 ప్రభాతవార్త : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో నూతన సంవత్సరం సందర్భంగా పలు రకాల పుష్పాలతో బాబా వారికి ప్రత్యేక అలంకరణ విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించి అన్న ప్రసాదాలు స్వీకరించారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా : ఎమ్మెల్యే

వెంకటగిరి, జనవరి 1 ప్రభాతవార్త : నూతన సంవత్సరంలో వెంకటగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరిలోనే ఆయన నివాస గృహంలో నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు ఎమ్మెల్యేని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి కలగా మిగిలిన ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులను పూర్తి చేయిస్తానని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి లేకుండా సర్వనాశనం చేసిందని విమర్శించారు. సొసైటీ అధ్యక్షులు దాసరి ప్రభాకర్ నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు దాసరి రాజగోపాల్ నాయుడు ఎమ్మెల్యే రామకృష్ణను గజమాలతో సత్కరించారు. ఏం చైర్మన్ పునుగొటి విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ సీసీ నాయుడు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, పార్టీ నాయకులు సత్యం నాయుడు, మస్తాన్ నాయుడు, రామచంద్ర నాయుడు, అధికారులు ఘనంగా సత్కరించారు.

మోడల్ సిటీగా...శెట్టిపల్లి లే అవుట్ : జిల్లా కల్లెక్టర్

తిరుపతి కలెక్టరేట్, జనవరి 1 ప్రభాతవార్త: శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులు పూర్తయ్యాయని, అర్హులైన వారికి లాటరీ విధానంలో ఈ నెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపిక చేయనున్నారని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కల్లెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాల్ నందు తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమీషనర్ ఎన్. మౌర్య, తుడా అధికారులు, ఇతర సంబందిత అధికారులతో కలసి శెట్టిపల్లి గ్రామ కమిటీలు, వ్యవసాయదారులు సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శెట్టిపల్లి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులకు సర్వం సిద్ధం చేసామని, అర్హులైన అందరి వ్యవసా యదారులకు ప్లాటుదారులకు రెండు సెంట్లు తక్కువ లేకుండా ప్లాట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 15 న లాటరీ పద్ధతిలో ముఖ్యమంత్రి లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

ఈ ప్లాట్ ల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై రిజిస్ట్రేషన్ ఫీజుల సమస్యకు సంబంధించి ముఖ్యమంత్రి కూడా కేబినేట్లో చర్చించి పూర్తి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసే విధంగా అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో తిరుపతి రెవెన్యు అధికారి రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు,అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, సూర్యనారాయణమ్మ, వాసుదేవనాయుడు ఎస్.ఈ కృష్ణా రెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, తుడా సర్వేయర్ దేవానంద్, గ్రామ సర్వేయర్లు, ఏ ఈ సి ఓ ఎం సంస్థ ప్రతినిధులు, డి టి రామచంద్ర వి ఆర్ ఓ ప్రసాద్, సర్వేయర్ రమేష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

వాడ వాడల్లో ఆంగ్ల సంవత్సరాది వేడుకలు

శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలో ఆంగ్లసంవత్సరాది సందర్భంగా గురువారం సంబరాలు చోటు చేసుకున్నాయి.ఆంగ్ల సంవత్సరాది వేడుకలు నాయకుల ఇళ్ళ వద్ద సందడి చోటు చేసుకుంది. మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు, బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్, జనసేన నాయకుడు శ్రీకాళహస్తీ శ్వరాలయం ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ఇళ్ళ వద్ద, సంతమైదానంలో బిజెపి నాయ కుడు కోలా అనంద్ ఇంటి వద్ద సంబరాలు మిన్ను ముట్టాయి. ఈ ఏడాది నూతన సంవత్సరాది వేడుకల సందర్భంగా రాత్రి పది గంటల తరువాత పోలీసులు ఆకతాయిల ఆట కట్టించటానికి సమర్థ వంతంగా కృషి చేసారు. ఈ నేపథ్యంలో అర్బన్ సిఐ ప్రకాష్ కుమార్, నాగార్జున్‌రెడ్డిలు సమర్థవంతంగా కట్టడి చేసారు. మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు ఇంటి వద్ద అభిమానులు, అనుయాయుల కోలాహలం కనబడింది. ఇక్కడ మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు నారాయణ, యువకులు ఆయనచేత కేకులు కట్ చేయించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఎం.నారాయణ యాదవ్, వివిధ సంఘాల నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఉపాధ్యాయసంఘాలు,పలువురు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ఇంటివద్ద పలువురు నాయకులు సంఘాల నాయకులతో కొలాహలం చోటు చేసుకుంది.

సమిష్టిగా విధులు నిర్వర్తించి ప్రజలకు మెరుగైన సేవలు

- నూతన సంవత్సర దినోత్సవ వేడుకల్లో ఎస్పీ తుషార్ డూడి

చిత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరంలో పోలీసుశాఖ అధికారులు, సిబ్బంది సమిష్టిగా విధులు నిర్వర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ తుషార్ డూడి పేర్కొన్నారు. జిల్లా పోలీసు క్యాంపు కార్యాలయంలో గురువారం ఎస్పీ తుషార్ డూడి కేక్ కట్ చేసి పోలీసు అధికారులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ తుషార్ డూడికి ట్రైనీ ఎఎస్పీ డాక్టర్ తరుణ్ పహ్వా, ఆపరేషన్స్ ఎఎస్పీ, ఇన్‌ఛార్జీ అడ్మిన్ ఎఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజులు కలిసి పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, చిత్తూరు డిఎస్పీ సాయినాథ్, చిత్తూరు వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్, టుటౌన్ ఇన్స్పెక్టర్ నెట్టికంఠయ్య, ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు, వెస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, జిల్లాలోని డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీసులు సిబ్బంది ఎస్పీ తుషార్ డూడిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గుడిమల్లంకు పోటెత్తిన భక్త జనం

ఏర్పేడు,జనవరి 1 ప్రభాతవార్త: ప్రముఖ ఆధ్యాత్మిక దివ్యక్షేత్రం గుడిమల్లంకు ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా భక్తులు పోటెత్తారు. గురువారం ఉదయం నుంచి ఆలయానికి తండోపతండగాలుగా భక్తులు కదలి వచ్చారు. తిరుమలేశుని దర్శనం ఆలస్యం కావటంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా ఇక్కడకు తరలి రావటంతో కిట కిట ఏర్పడింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ చైర్మెన్ బత్తల గిరినాయుడు, వారి సహచరులు ఆలయ ఇఓ రామచంద్రారెడ్డి ఎంతో జాగ్రత్త చర్యలు కనువిందు చేసే రీతిలో స్వామి లింగానికి అలంకారం నిర్వహించారు.క్యూలైన్లలో భక్తులకు ఉచితంగా లడ్డు ప్రసాదం ఇవ్వటం అలాగే ఇక్కడకు వచ్చిన భక్తులు భోజనాలకు ఇబ్బంది పడకుండా భోజన వసతితో పాటు పలువురు దాతలు అన్నదానాలు ఏర్పాటు చేశారు.

గూడూరు డివిజన్

నూతన సంవత్సరంలో సంతోషాలతో ఉండాలి: నేదురుమల్లి

వెంకటగిరి, జనవరి 1 ప్రభాతవార్త : నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా రాంకుమార్ రెడ్డికి వైసీపీ నాయకులు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేకును ఆయన కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికం సలహా మండలి సభ్యులు చిట్టేటి హరికృష్ణ, నాయకులు దశరథ రామ్ రెడ్డి, సతీష్, సిపిఎల్ నరసింహారావు, వెంకటేశ్వర్లు, సదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 11న హిందూ సమ్మేళనం

వెంకటగిరి, జనవరి 1 ప్రభాతవార్త: హిందూ సమ్మేళనం ఈనెల 11 ఆదివారం నాడు స్థానిక మదర్ అకాడమీ పాఠశాల నందు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా శ్రీశ్రీశ్రీ స్వస్వరూపానంద స్వామీజీ, శ్రీపవిత్రానంద మాతాజీ వస్తున్నట్లు తెలిపారు.ప్రత్యేక అతిథిగా మధుకుమారి వస్తున్నారని తెలియచేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ కరపత్ర ఆవిష్కరణ హరిహర క్షేత్రంలో జరిగినది. రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ ప్రతినిధులు రామకృష్ణ, ప్రదీప్, విహెచ్‌పి నేతలు నర్రారవి, సుంకర రవి, శాస్త్రి, గాంధీ ఎస్ఎస్ఎఫ్ నేతలు విజయలక్ష్మి, నాగరాజు, లింగమూర్తి, నాయకులు డిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సమస్త హిందువులకు ఆహ్వానం, కుటుంబ సమేతంగా అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా తెలిపారు.

ఎమ్మెల్యేను సత్కరిస్తున్న మండలాల నాయకులు

బాలాయపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణను మండల పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. భైరవరం సొసైటీ అధ్యక్షులు దాసరి ప్రభాకర్ నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు దాసరి రాజగోపాల్ నాయుడు భారీ కేక్ ఏర్పాటు చేసి ఎమ్మెల్యే చేత కట్ చేయించారు. ఎమ్మెల్యే రామకృష్ణను గజమాలతో సత్కరించారు. మండల పార్టీ అధ్యక్షుడు రాయి సత్యం నాయుడు, సాగునీటి సంఘం అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ సీసీ నాయుడు తదితరులు ఎమ్మెల్యే కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వాకాడులో నూతన సంవత్సరం వేడుకలు

వాకాడు, జనవరి 1 ప్రభాతవార్త: ఘనంగా వాడవాడల నూతన సంవత్సరం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని టిడిపి, బిజేపి, జనసేన, వైసిపి నాయకులు భారీ ఎత్తున కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పలువురు ప్రముఖులను, ముఖ్య నేతలను కలిసి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఒకరిఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

తలకోన సిద్ధేశ్వరుని సేవలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి

యర్రావారిపాలెం, జనవరి 1 ప్రభాతవార్త: తలకోన శ్రీ సిద్ధేశ్వర స్వామి వారిని మాజీ మంత్రి, పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు దర్శించుకున్నారు. గురువారం పెద్దిరెడ్డి, చెవిరెడ్డి కుటుంబీ కులతో పాటు పార్టీ నాయకుల, కార్యకర్తలు ఆలయం వద్దకు చేరుకోగా వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్న తరువాత ఆలయ ఈఓ రవీంద్రరాజు శాలువతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ అన్నదాన కేంద్రంలో స్థానికులు ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు హాజరైన మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, మోహిత్‌రెడ్డిలు అందరితో ఆత్మీయంగా మాట్లాడుతూ యోగక్షేమాలు అడగి తెలుసుకున్నారు.

- వైసీపీ నేతల నుంచి అపూర్వ స్వాగతం

తిరుపతి నుంచి తలకోనకు బయలుదేరిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత